# ఆత్మసమర్పణ



'జగం'

> మానరక్షణకు ఒకచీర యాచించడం? ఉహూఁ!...ఈ కఠోర దుర్భర దారిద్ర్యానికి ఆత్మసమర్పణమే ఎన్నోవేలరెట్లు మేలు.

అభిమానవతి అయిన యే ఆడదిమాత్రం సహించగలుగుతూంది వివస్త్రగా హేయాతిహేయ జీవితాన్ని వెళ్ళబుచ్చడానికి ?—అందుచేతనే ఆమె ఆత్మార్పణ గావించింది, దుర్భరకాలదేవతకు—ఆ అభిమానవతి ఆత్మ అమరలోకాన శాంతిసుఖాలనందవలెననడంలో ఆశ్చర్యం అంతగా వుండదనుకుంటాను—యింతకూ అసలువిషయం యేమంటే—

సుందరమ్మ అందాలబొమ్మ. సుగుణాలు ఆమె పుట్టుకతోనే వెన్నంటివచ్చాయి. ఆమె పతిసైతం అట్టి సౌజన్యమూర్తియే. ఆలుమగలిద్దరూ ఆనందంతో, కలిగినంతలో సంసారాన్ని యే ఒడుదుడుకూ లేకుండా గడుపుకుంటూ పోసాగారు. ఇద్దరి శరీరాలూ వేర్వేరైతేకావచ్చు. కాని మనస్సులుమాత్రం యేకమై విడివడనివిధంగా పెనవైచుకుపోయినై. ఆ దాంపత్యాన్నికి యిరుగుపొరుగువాళ్ళు విస్మయులై పోయేవారు.—అన్నియేండ్లు వాళ్ళనుచూస్తూ--కలసిమెలసి వుంటూన్న ఆయింటిలోని యితర భాగంలో కాపురం వుంటూన్నవారు యేఒక్కనాడూ వాళ్ళ సంసారంలో యేదో ఓ కొరత వున్నట్లు వినియెరుగరు.—ఆ వింతదంపతుల విచిత్రజీవాలకు వింతగా చెప్పుకుంటూ, వింతమనుష్యులగా చూడసాగేరు అందరూను,

అంతటి గుట్టుమట్టులతో గడిచిపోయిందా సంసారం...యేండ్లు గడచినై. ఏనాడూ వాళ్ళ మొగాలలో వుదాసీనత ప్రతిఫలించలేదు. అటువంటి ఆ దంపతులమధ్య ఒకనాడు యేదో తీవ్రవేదన గ్రహించగలిగారు కొంతమంది.—సుందరమ్మ పదిరోజులనించీ యెవరికంటనూ పడకపోవడం చాల బాధగలిగించింది అందరకూను.—ఏం కారణంచేత పడకగది వదలి ఆమె వెలుపలకు రావడం లేదో యెవరికీ అర్థంకావడంలేదు.—అంతా ఆశ్చర్యపోయారు. సందేహదృక్కులతో సుందరమ్మ పతీ మొగంలోకి చూచారు. ప్రశాంతమై, తేజోపూరితమై, కళకళలాడే ఆవదనం వాడి విషాదచ్ఛాయల వెదజిమ్ముతూ కనుపించింది.—అయినా కారణంమాత్రం యెవరూ కనిపెట్టలేకపోయారు. పోనీ అడిగి అడిగి తెలుసుకుందామా అని యిద్దరుముగ్గురు నిశ్చయించుకునీ—అతని మొగం చూచి, అతని సౌందర్యానికి జంకి, ఏమనిఅడిగితే యేమి కష్టపెట్టుకుంటాడో, మనం అడగడంవల్ల అతని హృదయం యెక్కడ నొచ్చుకూందోనని మదనపడి తమ ప్రయత్నంనించి విరమించారు.

ఆయింటిలో ప్రక్కగదిలోనే నివసిస్తూవున్న మరొకరు యెలాగైనా యీ విషయాన్ని గ్రహించా

లనే పూనికతో వేయికళ్ళతో ఆ గదివైపుకే చూడసాగారు. చెవులు నిక్కించి జాగ్రతగా ప్రతిమాట వినసాగారు. సుందరమ్మ గొంతుమాత్రం వినిపిస్తూనేవుంది. కాని పూర్వంలా మధుపూరితమై, ఉత్సాహంతోనిండి మాత్రంకాదు. ఆ గొంతునించి వెలువడే పలుకులు అతిబాధగానూ నిరాశాపూరితంగాను, బలంగా పైటపడుతూన్నట్లు వున్నయ్.—ఈ విచిత్రఘటనకు సహవాసుల హృదయాలు సైతం దగాపూరితాలైనాయ్. వాళ్ళ ప్రయత్నం మూడునాళ్ళవరకూ లీలగానైనా నెరవేరకపోవడం వల్ల నిట్టూర్చి నిరాశాహృదయులయ్యారు.

అది నాలుగోరాత్రి. మూడవఝాము, అందరూ గాఢసుషుప్తిలో తమ్ముతాము మఱచి మునిగిపోయారు.—సుందరమ్మ పతిరాకకు మేలుకొనివుంది అంతవరకూను. తమమాటలు యెవరైనా వింటారేమోనని ఆమె అంతవరకూ ఓపుకొన్నా మాట్లాడక ప్రపంచమంతా గాఢనిద్రాపరవశమైయుండి ఎవరూ తమ కష్టసుఖాలు చెప్పుకుంటూవుండగా వినరనే ధైర్యం కలిగింతరువాత—మెల్లిగా మగని దగ్గఱనిలచి—కన్నీళ్ళతో మొగంలోకి చూచి—దీనంగా—

'అయితే ఒక్క చీరెఅయినా లభించదండీ!' అంది. ఆ పలుకు యెంతో బలంగా, వెలువడుతూ నిలువునా ఆ అభాగినిని కంపింపజేసింది—ఆమె—చిరిగి చీలికలైన ఓ వస్త్రాన్ని ధరించి—ఎంతో ప్రయత్నంతో తన దేహాన్ని దాచుకుంటూవుంది క్షణక్షణమూను.

'సుందరం! బజారంతా గాలించాను. అనేకమందిని బ్రతిమలాడాను—కాని యేంలాభం? ఒక్క చీరె—ఒక్క చీరె అయినా సంపాదించలేకపోయాను,—నిర్భాగ్యుణ్ణి! నిర్ధనుణ్ణి! నిస్సహాయుణ్ణి! సుందరీ!—నేనో దౌర్భాగ్యుడనైపోయాను. సుగుణరాశిఅయిన అర్థాంగి శీలారక్షణకు చీరెనైనా తేలేని చవట—'

మాటల్లో నోరుమూసింది ఆ సుగుణ. మగని కన్నుల జాలుగాను దుఃఖజలాన్ని చూచి వెక్కివెక్కియేడ్చి తన మొగాన్ని అతనివడిలో దాచుకుంది. ఆమె హృదయం కరిగి కాలవలా పారసాగింది—తమ అసహాయస్థితికి ఆమె లోలోన యెంతోవ్యథతో దుఃఖాన్ని మింగుకుంటూ మగని మోము వీక్షించి—'ఏడువకండీ! మన దురదృష్టానికి మనమే బాధ్యులం. ఒకరిననాల్సిన పనిలేదు—ఏడువకండీ! మీరు కళ్ళనీళ్లుకారుస్తే నేను సహించలేనండీ!—మీకింత బాధ, దుఃఖం నామూలాన్నే కలిగింది. నన్ను క్షమించండి. ఏమండీ! ఏడువకండీ!—' ఏడుపుతోనిండన గొంతుకతో అని—కుసుమకోమల మృదుహస్తాలతో రెండుకన్నులూ తుడిచి—మొగంలోకి మొగంపోనిచ్చి—గట్టిగా కౌగలించుకుంది—యిదే తుదికౌగలి అనే భావాన్ని ప్రతిఫలింపచేస్తూ. అది గ్రహించలేకపోయాడు ఆ అమాయకుడు.—అర్థాంగి వెన్నును అరచేత నిము


మురికినంతనీ
పోగొట్టే సబ్బు
కేరళా
వాష్‌వెల్




కేరళాసోప్ ఇన్‌స్టిట్యూట్, కాలికట్

రుతో 'ఉండాకా ప్రక్కయింటివారిని ఓ చీర అడిగి—' అన్నాడో లేదో—పిడుగుదెబ్బ తిన్న జీవిలా వులికిపడింది సుందరమ్మ,—అభిమానవతియై—అన్నియేండ్లు యాచనయెరుగక జీవించి ఆమెకు ఆమాట హృదయభేదనమైంది.—మగని మొగం ఓ సారి దీక్షగా చూచింది— ఏమీ అనలేక— ఏమంటే అతని హృదయం వ్యాకులత జెందుతుందోనని 'లేపటిసంగతికదూ!' అనిమాత్రం అనిపోయి తన చాపమీద తాను శయనించింది. హృదయం నించి భారం దూరమైనట్లైనది అప్పటికి అతనికి. దీర్ఘనిశ్వాసతో నడుంవాల్చాడు. క్షణంలో నిద్రావస్థలోనయ్యాడు అతడు. —

చాపనుజేరిన సుందరమ్మ లోలోన అభిమానంతో క్రుంగిపోసాగింది. ప్రక్కయింటివాళ్ళను—యాచన—అందులో—మానరక్షణకు ఒక్క చీర యాచించడం ?—ఊఁహుఁ! అ జరుగదు: అభిమానవతికి, అంతకన్న హేయం మరొకటిలేదు ఇలా బ్రతికేదానికన్నా చావు యెన్నోవేల రెట్లు మేలు.—ఈ కఠోరదుర్భరదారిద్ర్యానికి ఆత్మ సమర్పణమే అత్యుత్తమకార్యం— అంతకుమించి వేరు దారిలేదు...ఇలా అనుకుంటూ—మెల్లగా లేచి—మగనిశయ్యను జేరింది. కన్నీట నాతని పాదాల నభిషేకించుతూ కడసారిగా మ్రొక్కింది. వెనుదిరిగి—చప్పుడుకాకుండా వెలుపలికి వచ్చి—ప్రక్కనే యున్న పెద్ద నూతిలో ఒక్కమారు దూకింది. దభేలుమనే చప్పుడూ—నూతిలోని నీరు చెదరి చుట్టునున్న గోడకు కొట్టుకొన్న ధ్వని వినిపించింది.—కొంతసేపటికి అంతా ప్రశాంతమైపోయింది.—

ఇదీ జరిగింది.—ఇంతకన్నా యేంచేయగలుగుతూంది ఆ అభాగ్యురాలు. ఆత్మసమర్పణమే ఆఖరు ప్రయత్నం. అందులో ఆమె విజయని అయింది. ఆమె ధన్య.—ఆమె ఆత్మశాంతి కోరుదాం, అంతే మనం చేయగలిగింది...చేసేదికూడాను.—


సైబాల్ [రిజిష్టర్డు] : SIBOL (Registerd)

గజ్జి, దురదపొక్కులు, తామర, మొటిమలకు అత్యుత్తమ ఔషధం.

*Manufactured by :—*

M/s. The South Indian Manufacturing Co.,
**MADURA,**

★

*Agents for Madras & Andhra Districts :—*

**Rajan Drug Stores,** (Chemists & Druggists.)
155, Nyniappa Naick St., P. T. MADRAS